# మార్పు



ఆశీష్ రాయిచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే
ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ re ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ చేసింది.
మొదటి ఎడిషన్ ముద్రించబడింది: ఆగస్టు 2005
తెలుగు అనువాదం - డిజిటల్ విడుదల అక్టోబర్ 2020

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block,
Kalyan Nagar, Bangalore 560043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: **apcwo.org**

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.

Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.

Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం

మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం" అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా

ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# మార్పు

# విషయ సూచిక

1. మార్పు- అవసరమైన ఒక ప్రక్రియ ........ 1

2. మన ఉద్దేశాల్లో, కోరికల్లో మార్పు ........ 3

3. మన ఆలోచనల్లో, వైఖరిలో, మాటలో, ప్రవర్తనలో మార్పు ........ 5

4. ఎదురు చూడని మార్పులకు సిద్ధంగా ఉండటం ........ 7

5. అభివృద్ధి, ఎదుగుదల కోసం మార్పు అవసరం ........ 8

6. మారే స్వభావం ........ 10

# 1. మార్పు- అవసరమైన ఒక ప్రక్రియ

మార్పు! మన చుట్టూరా చూస్తే అన్నీ మారుతున్నాయి. ప్రపంచమంతటా సాంఘిక, రాజకీయ, ఆర్థిక మరియు ఇంకా అనేకమైన మార్పులు వస్తున్నట్టు మనం చూస్తున్నాం. అన్నీ ఎప్పటిలా ఒకేలా వుండవు. "ప్రపంచంలో నిలకడైనది ఒకటి ఉంది, అదే మార్పు!" అనే నానుడి ఉంది. "మార్పు" అనే పదానికి అర్థం- ప్రస్తుతం ఉన్నవాటిని మారేలా చేసే ఒక కార్యం లేదా ఒక ప్రక్రియ.

క్రైస్తవులకు కూడా మార్పు ముఖ్యమే! మన క్రైస్తవ జీవితం పశ్చాత్తాపంతో మొదలయ్యింది. దానిలో తప్పనిసరిగా మన హృదయం, మన మనస్సు మారడం, పాపం నుండీ, సాతాను నుండీ సజీవుడైన దేవునివైపు తిరగడం ఉన్నాయి. అదే క్షణంలో, దేవుడు మనల్ని మన అంతరంగంలో మార్చాడు. మనం కొత్తగా పుట్టాం! మనం క్రీస్తులో కొత్త వ్యక్తిగా అయ్యాం. అప్పుడే దేవుడు మన ఆత్మలో సృజనాత్మకమైన ఒక పని జరిగించాడు. అది మనల్ని చీకటిలోనుండి వెలుగులోకి తెచ్చి, సైతాను బంధకాలనుండి బయటికి తెచ్చి క్రీస్తులో స్వతంత్రుల్ని చేసింది. క్రైస్తవజీవితం మార్పు చెందుతూ ఉండే ఒక నిరంతర ప్రక్రియ. దేవుడు మనల్ని "తన కుమారునితో సారూప్యము గలవారమవుటకు" (రోమా 8:29) నిర్ణయించాడు. నిరంతరం మారే ఈ ప్రక్రియ ద్వారా మనం పూర్తిగా క్రీస్తులాగా అవుతాం. మనమంతా ఆ గొప్ప మార్పు చెందే రోజుకోసం ఎదురుచూస్తున్నాం- "ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను మనమందరమూ నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును, అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము" (1కొరింథీ 15:51-52). క్షయత అక్షయతను ధరిస్తుంది. "ప్రియులారా, ఇప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమౌదుమో అని ఇంక ప్రత్యక్షపరచబడ లేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్టుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలి యుందుమని ఎరుగుదుము" (1యోహాను 3:2)

క్రీస్తులో మన జీవితం ఒక్క క్షణంలో జరిగిన మార్పుతో మొదలయ్యింది. అది ఓ క్షణంలో జరిగే మరొక కార్యంతో ముగుస్తుంది. కానీ, ఈ రెండిటి మధ్యలో నిరంతరం మారే ప్రక్రియ ఉంది. ఈ పుస్తకం ఆ అంశం గురించే ముఖ్యంగా మాట్లాడుతూ, మనల్ని ప్రేరేపిస్తూ, ఈ నిరంతర మార్పు ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడానికి మనల్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది.

**2కొరింథీ 3:18**

**ఎవడును తనను తాను మోసపరచుకొన కూడదు. మీలో ఎవడైనను ఈ లోకమందు తాను జ్ఞానినని అనుకొనిన యెడల, జ్ఞాని అగునట్లు వెర్రివాడు కావలెను.**

మన దృష్టి ప్రభువు మీదే ఉంటే, అప్పుడు మనం ఆయన రూపంలోకి మారడం తప్పకుండా జరుగుతుంది. వాస్తవానికి, మనం ఆయనకు దగ్గరయ్యే కొద్దీ, ఎంతగా ఆయన మహిమను చూస్తామో, మనం అంతగా ఏ విషయాల్లో మారాలో గుర్తించడం మొదలుపెడతాం. పై వచనం మనం "మారుతూ ఉంటాం" అని చెప్పుతుంది (ఈ మాటలోని వ్యాకరణం ఈ పని నిరంతరం జరిగే పని అని సూచిస్తున్నట్టు గమనించండి). మనం మారుతూ ఉండగా, మహిమనుండి మహిమకు ఎదుగుతున్నాం. ఇదే అధ్యాత్మిక అభివృది లేక ఎదుగుదలను తెస్తుంది. మార్పు లేకుండా అధ్యాత్మిక ఎదుగుదల ఉండదు, ఎందుకంటే మారే ప్రక్రియ అంటేనే ఎదుగుదల. చాలా కాలం ఆయన పిల్లలు ఒకే అధ్యాత్మిక స్థితిలో ఉండాలని దేవుడు కోరుకోవడం లేదు. నిజానికి, మనం ముందుకి నడవాలని ఆయన కోరుకుంటున్నాడు. దేవుడు మనం ఉన్న చోటనే ఉండిపోవాలని కోరుకోవడంలేదు.
మార్పు అనేది మన అధ్యాత్మిక జీవితంలోనే కాదు గాని, అనుదిన జీవితంలో అన్ని విషయాల్లో అది కనపడాలి. మనం మన వ్యక్తిత్వం, ప్రవర్తన, తెలివితేటలు, నైపుణ్యతలు, సమర్ధత, ఆర్ధిక విషయాలు, ప్రణాళికలు లాంటి వాటిల్లో మార్పుని ఆహ్వానించాలి. మన జీవితాల్లో అన్ని విషయాల్లో "మహిమ నుండి మహిమకు" వెళ్లాలనే పట్టుదల, ఆలోచన ఉండాలి. ఎందుకంటే, దేవుడు మన జీవితంలోని ప్రతి విషయంలో, అంటే చదువు, ఉద్యోగం, కుటుంబం, వృత్తి మరియు సేవ విషయాల్లో ఆసక్తిని కలిగి ఉన్నాడు. వీటన్నిటిలో ఎల్లప్పుడూ గొప్పగా, మెరుగ్గా అయ్యే దిశగా వెళ్లడానికి చేయగల పనులు ఉన్నాయి.

ఉదాహరణకు, మీరు ఒక విజయవంతమైన డాక్టర్ అయితే, ఇంకా మెరుగుపరచుకొనేందుకు ప్రయాసపడొచ్చు. ఒకవేళ, వైద్యం చేయించుకోలేనివారికి లేక అందుబాటులో లేనివారికి మందులు ఇచ్చి సహాయపడవచ్చు. నీ ప్రణాళికలో భాగంగా లేనివాటిని కూడా చేయడానికి ఆలోచన చేయవచ్చు. ఒక విధ్యార్ధిగా నీ జ్ఞానాన్ని, పని తీరును మెరుగుపరచుకొనేందుకు ప్రయాస పడొచ్చు. ఒక గృహిణిగా నీ కుటుంబానికి నువ్వు అందించే సేవ, సదుపాయాల్లో నాణ్యతను మెరుగుపర్చుకొనేందుకు చూడొచ్చు. ఒక సేవకునిగా ప్రసంగాలను, లేఖన పరిశోధనలను మెరుగు పరచుకోవచ్చు.
అయితే, ఇవన్నీ మనం "మారడానికి" ఇష్టపడితేనే సాధ్యమౌతుంది. ముందున్న అధ్యాయాల్లో, మార్పు తేగల కొన్ని రంగాలను మనం పరిశీలిద్దాం.

# 2. మన ఉద్దేశాల్లో, కోరికల్లో మార్పు

**కీర్తన 51:10**

**దేవా, నా యందు శుద్ధహృదయము కలుగజేయుము. నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము.**

మన అంతరంగంలోని ఉద్దేశాలు, కోరికలు చాలా ప్రాముఖ్యమైనవి. అత్యంత అధ్యాత్మికమైన, మంచి క్రైస్తవుడు కూడా కొన్ని విషయాల్లో చెడు ఉద్దేశాలు, కోరికలు కలిగి ఉండవచ్చు. మనలో ఎవ్వరమూ కూడా అలాంటి చెడును అప్రయత్నంగా నిరోధించలేము. అందుకే, అలాంటివాటి విషయంలో ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి. "నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును. కాబట్టి అన్నిటికంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" (సామెతలు 4:23) అని ప్రభువు గద్దిస్తున్నాడు. దురుద్దేశాల వశం కాకుండా మన హృదయాలను కాపాడుకొనే బాధ్యత మన మీదే ఉంది. అలాంటి ఉద్దేశాలు, కోరికలు ఉన్నాయేమోనని మన హృదయాలను పరిశీలించి గుర్తించడంలో తప్పులేదు. మార్పు చెందడానికి ఇది ముఖ్యమైన మొదటి మెట్టు. మనల్ని మనం పరిశీలించుకోవాలని లేఖనాలు తరచూ చెప్తున్నాయి.

**1 కొరింథీ 11:28**

**కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను. ఈలాగు చేసి ఆ రొట్టెను తిని ఆ పాత్రలోనిది త్రాగవలెను.**

**1 కొరింథీ 11:31**

**అయితే మనలను మనమే విమర్శించుకొనిన యెడల తీర్పు పొందకపోదుము.**

**2 కొరింథీ 13:5**

**అమర్యాదగా నడువదు, స్వప్రయోజనమును విచారించుకొనదు.**

## పరిచర్యలో ఉద్దేశాలు

చెడు ఉద్దేశాలను, కోరికలను గుర్తించిన తర్వాత, మనం వాటిని ఒప్పుకొని, మనల్ని మార్చమని ప్రభువుని అడగాలి. దావీదులాగా "దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము" అని ప్రార్థించాలి. వ్యక్తిగతంగా, అనేక విషయాల్లో చెడు ఉద్దేశాలకు వ్యతిరేకంగా నిరంతరం మనల్ని మనం కాపాడుకోవాలి. మనల్ని మనం ఇలా ప్రశ్నించుకోవాలి- "నేను దీన్ని ఎందుకు చేస్తున్నాను? నా ఉద్దేశం ఏంటి? నా బలమైన కోరిక ఏంటి?" ఉదాహరణకు, ఒక చోట సేవచేయడానికి మనం పిలువబడినప్పుడు, మన

హృదయాలను సిద్ధం చేయమని, అక్కడకు వెళ్లడానికి స్వచ్ఛమైన ఉద్దేశం ఇవ్వమని ప్రభువుని అడగాలి. మన పరిచర్యకు వాళ్ళు ఇచ్చే కానుక మీద మన దృష్టిని పెట్టకుండా మన హృదయాలను కాపాడుకోవాలి. మనం దేవుని సహజాతీతమైన ప్రేమ, శక్తి కనబడాలని కోరుకుంటాము గనుక, "బాగా అభిషేకం పొందిన దేవుని సేవకునిగా" గుర్తింపు రావాలనే రహస్య ఉద్దేశంనుంచి మన హృదయాలను కాపాడుకోవాలి. మనం సేవలో ఎదగాలని కోరుకొంటూ ఉండగా, మన "సేవను", "రాజ్యాన్ని" పెంచుకోవాలనే కోరిక నుండి మన హృదయాలను కాపాడుకోవాలి. ఇది "దేవుని పనే" గాని "నా పని" కాదు, ఇది "దేవుని రాజ్యమే" గాని "మన రాజ్యం" కాదు అని మనం నిరంతరం గుర్తుచేసుకుంటూ ఉండాలి.

నేను ఎందుకని సేవలో మెలకువ యొక్క ప్రాముఖ్యత గురించి నొక్కి చెప్పాను అంటే, మన ఉద్దేశాలు కోరికలు మన జీవితంలోని అనేక విషయాలను నిర్ణయిస్తాయి మరియు ప్రభావితం చేస్తాయి. అన్నిటికిపైగా, దేవుడు బయటికి కనబడే వాటిని మించి చూస్తాడు. (1సమూయేలు 16:7). దేవుడు అంతరంగంలో సత్యాన్ని కోరుకుంటాడు (కీర్తన 51:6). నీ ఉద్దేశాలు, కోరికలను నిరంతరం కనిపెడుతూ ఉండు. అవి సరిగ్గా లేకపోతే, ప్రభువు దగ్గరకు వెళ్ళి నిన్ను "**మార్చమని**" అడుగు.

# 3. మన ఆలోచనల్లో, వైఖరిలో, మాటలో, ప్రవర్తనలో మార్పు

**రోమా 12:2**

**మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.**

**ఎఫెస్సీ 4:23**

**మీ చిత్తవృత్తి యందు నూతనపరచ బడిన వారై...**

**1తిమోతి 4:12**

**నీ యౌవనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని మాటలోను ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరిగా ఉండుము.**

ప్రభువు మన ఆలోచనలో వైఖరులలో మార్పుని చూడాలని కోరుకుంటున్నాడు. రోమా 12:2 లో ఉన్నట్టు "మనస్సు మారి నూతనమగుట" మన దృక్పధాల్లో, వైఖరిలో, ఆలోచన విధానంలో మార్పు ఉండాలని సూచిస్తుంది. దీనికి అనేక కోణాలు ఉన్నాయి. మనం "లోకానుసారమైన ఆలోచనలు" ఆలోచించడం లేదా "లోకానుసారమైన" వైఖరులను కలిగి ఉండడంనుంచి మారి, దేవుని వైఖరులను ఆలోచనలను అలవరచుకోవాలి. మనం "తక్కువ" అని ఆలోచించడం మానివేసి, వాక్యానికి అనుగుణంగా మరియు విశ్వాస కోణంలో ఆలోచించడానికి మన ప్రమాణాలను పెంచుకోవాలి. మనలో కొంతమంది మన నిరాశావాదాన్ని, "చేయడం కుదరదు" అనే ప్రతికూల విధానాన్ని తీసివేసుకొని, దేవుని మీద సాధారణమైన విశ్వాసం ఉంచడం ద్వారా అందుబాటులో ఉండే గొప్ప అవకాశాలను చూడాలి. మనలో కొంతమంది "పాత పద్ధతిలో" పనులు చేయడంలో చిక్కుబడి ఉండి ప్రభువు తానే చేయదలచిన "తాజా మరియు నూతన"మైన వాటిని కూడా అంగీకరించడానికి ఇష్టపడం. మన మతపరమైన అలవాట్లు ఆచారాలు మన ఆలోచనల్లో ఎంతగా ఇమిడిపోయి ఉన్నాయంటే, మనకు ఏమైతే నేర్పబడిందో ఆ విధంగానే తప్ప మరోలా దేవుడు చేయలేడని అనుకుంటాం.

మరికొంత మందికి చాలా చిన్న కలలు, చాలా చిన్న లక్ష్యాలు లేక బాగా మసకబారిన కలలు ఉంటాయి. వాళ్ళు ఈ విషయాల్లో మార్పుని చూడవలసిన అవసరం ఉంది. మనం పెద్ద కలలు కనాలి, దేవునికోసం చాలా సాధించాలని ఆశించాలి, లోకంలో మార్పుని తెచ్చే కలలు కనాలి. మనలో కొంతమంది వైఫల్యం, ఓటమి, నిరాశ లేక ఉపద్రవం కారణంగా నిస్పృహలో, నారాశ్యంలో, నిరుత్సాహంలో కూడా పడిపోయాం. ఇక ముందుకి వెళ్లాలని లేదు, ప్రేరణ లేదు, పురోగతి పెరుగుదల కోసం కష్టపడడం లేనట్టుగా ఉంది. మనం ఆయనకి కేవలం కొంచెం సహకరించడానికి సిద్ధంగా ఉంటే,

మార్పు

దేవుడు దానినంతటినీ మార్చగలడు!! కొంతమంది చాలా బద్దకంగా ఉండొచ్చు, ఆయా విషయాల్లో వెనుకబడి చాలా నిరుత్సాహంగా ఉండి ఉంటారు.  మన వైఖరులలో గట్టి మార్పు రావలసిన అవసరం ఉంది. కొంతమంది శాశ్వతంగా కాలయాపన చేసేవాళ్ళు ఉన్నారు. అటువంటివాళ్ళు దాన్ని మార్చుకోవాలి. కొంతమంది ప్రణాళికలు వేస్తారు, వాటి గురించి మాట్లాడతారు కానీ వాళ్ళ "చేతుల్ని నాగలి" మీద పెట్టరు. ఇది కూడా మారాలి. కొంతమంది దేవునికి అయిష్టమైన భయం, గర్వం, విచారం మరియు ఇతర వ్యక్తిత్వ లక్షణాల్లో బందీలుగా ఉన్నారు. వీటిలో మారడం చూడాలని ఆయన కోరుకుంటున్నాడు. దేవుడు మన మాటలో ప్రవర్తనలో మనల్ని ఉన్నత స్థితిలో ఉంచాలని చూస్తున్నాడు. మన మాట, ప్రవర్తన ఒక విశ్వాసికి తగినట్టుగా ఉండాలి.

వ్యక్తిగతంగా, మన జీవితంలో మన ఆలోచనలు, వైఖరులు సరిగా లేనట్టు తెలుసుకున్నప్పుడు, ప్రభువు వద్దకు వెళ్ళి, ఆయన ముందు ఒప్పుకొని, మనల్ని మార్చమని ప్రార్థించాలి. ప్రభువుతో అనేక సంవత్సరాలు నడిచిన తర్వాత కూడా, మన జీవితంలోని కొన్ని విషయాల్లో మారవలసిన అవసరం ఉన్నట్టు ఇంకా గుర్తిస్తాం. నువ్వు  నీ సొంత జీవితంలో దేవుని వద్దకు తెచ్చి, "ప్రభువా నా జీవితంలో వీటిలో మారడం చూడాలని ఉంది" అని చెప్పగల వైఖరులు, ఆలోచనా విధానాలను నీవు గుర్తించగలవా?

# 4. ఎదురు చూడని మార్పులకు సిద్ధంగా ఉండటం

**యోహాను 3:8**

**గాలి తనకిష్టమైన చోటను విసరును; నీవు దాని శబ్దము విందువే గాని, అది ఎక్కడినుండి వచ్చునో, ఎక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మ మూలముగా జన్మించిన ప్రతివాడును ఆలాగే యున్నాడనెను.**

ఆత్మ మూలంగా పుట్టడం మనల్ని అన్నిటినీ పూర్తిగా వివరించలేని ఒక జీవితంలోకి నడిపిస్తుంది. కొన్ని విషయాల్లో కేవలం లోబడి అనుభవించాలి. ప్రభువైన యేసు, ఆత్మ వలన అనుగ్రహించబడే నూతన జన్మను గాలి తనకు ఇష్టమైన చోటికి విసరటంతో పోల్చాడు. మనం దాన్ని కేవలం అనుభవిస్తాం. మనకి అది కచ్చితంగా ఎక్కడ పుడుతుందో లేక ఎక్కడికి వెళ్తుందో తెలీదు. అలాసే, చాలా ఆత్మ కార్యాలను పూర్తిగా వివరించడం కుదరదు. మనం ఆయన చేసిన వాటిని కేవలం అనుభవించి తెలుసుకోగలం. ప్రభువు కొన్నిసార్లు మన జీవితంలో మనం పూర్తిగా అనుకోని కార్యాలను, పరిస్థితులను అనుమతించవచ్చు. మనం అటువంటి వాటిని ఎదుర్కోవలసి వస్తుందని మనకి ముందుగా తెలీదు. అవి మన ప్రణాళికలో భాగం కాదు. అయినప్పటికీ, ప్రభువుకి లోబడి "గాలి వీచిన చోటికి" వెళ్ళడం తెలివైన పని. ప్రభువు మన జీవితంలోకి తెచ్చిన ఎదురుచూడని మార్పులను అంగీకరించడానికి నేర్చుకోవడం చాలా ప్రాముఖ్యం. అవి మన జీవితాలను మలిచేవి కావచ్చు.

## మన పరిచర్యలో మార్పులు

నేను, యామి (నా భార్య) దేవుడు మాకోసం దాచి ఉంచినవాటి వద్దకు నడిపించడానికి మేమెదురు చూడని మార్పులను ఆయన ఏ విధంగా వాడుకున్నాడో ఆ సందర్భాలను చాలా లెక్కించగలం. 1995 ప్రాంతంలో, మా నాన్న వ్యాపారం నిమిత్తం అమెరికాకు వచ్చారు. ఆయన నేను ఉంటున్న బ్రన్స్ క్విక్, న్యూ జర్సీ కి వచ్చి మా దగ్గర ఒక రాత్రి ఉండాలని అనుకున్నారు. ఆయన ఆదివారం వచ్చారు తర్వాత రోజు సాయంత్రం వెళ్ళవలసి ఉంది. మా నాన్న ఎప్పుడూ ఆఫ్రికన్-అమెరికన్ చర్చ్ కి వెళ్లడానికి ఇష్టపడేవారు. ఎందుకంటే ఆయన వాళ్ళ పాటలు మరియు ఆరాధనా విధానాన్ని ఇష్టపడేవారు. అక్కడికి దగ్గర్లో ఒక ఆఫ్రికన్-అమెరికన్ చర్చ్ ఉంది కాబట్టి ఆదివారం ఉదయం అక్కడ ఆగాము. నేను ఇంతకుముందు అలాటి ఉజ్జీవంతో స్వేచ్ఛగా పాడడం ఎరుగను, చూడనూలేదు. అది చెముడు వచ్చేంత విపరీతమైన శబ్దంతో ఆ బిల్డింగ్ పడిపోతుందేమో అన్నట్టు ఉంది. కానీసం నాకు అలా అనిపించింది! అప్పటివరకు, నేను విశ్వవిద్యాలయంలోని కొరియన్-అమెరికన్ సహోదరీ సహోదరులతో పనిచేస్తూ వాళ్లతో సన్నిహిత సహవాసంలో ఉన్నాను. మేము ఆరాధనలో స్వేచ్ఛను అనుభవించేవాళ్లం, అయినా నేను అక్కడ చూసినట్టు కాదు. అప్పుడు వెయ్యి రకాల ఆలోచనలు నా మనసులో పరుగులు తీశాయి. నాకు లోలోపల ఆరాధనలో అలాంటి స్వేచ్ఛ సరైనదే అని తెలుసు. నేను ప్రభువుకి స్తుతి ఆరాధన తెలియచేయడానికి స్వేచ్ఛగా ఉండాలని ఎప్పుడూ కోరుకుంటాను. కానీ ఈ ఆఫ్రికన్-అమెరికన్ చర్చిలో

జరుగుతున్నదానితో పోల్చుకున్నప్పుడు, నేను ఇటుకరాయి గోడకన్నా గట్టిగా బిగుసుకుపోయాను. తర్వాత ఆ రోజు ఒంటరిగా ఉన్నప్పుడు, నేను చాలా గందరగోళంలో ఉన్నట్టు అనిపించింది. నాలో ఒక భాగం, "ప్రభువా నాకు అక్కడికి తిరిగి వెళ్ళడం నాకు ఇష్టం లేదు. నేను వాళ్లలాగా ఎప్పటికీ ఉండలేను. ఆ శబ్దాన్ని నేను భరించలేను" అంటుంది. నాలోని మరో భాగం, "ప్రభువా, వాళ్ళకి ఏదైతే ఉందో అది నాకు నిజంగా కావాలి- నిన్ను ఆరాధించడానికి అలాంటి స్వేచ్ఛ" అని చెప్తుంది. మంచిది, క్లుప్తంగా చెప్పాలంటే, నేను అక్కడికి తిరిగి వెళ్ళాను, యామీ నాతో కలిసినప్పుడు, మేము తిరిగి కలిసి వెళ్లాము. తక్కువ సమయంలోనే, నాకు సేవ చేయడానికి అవకాశం ఇవ్వబడింది, అలా ప్రతి బుధవారం రాత్రి ఆ చర్చిలో అలానే చేశాం. మేము అలాంటి అద్భుతమైన ఆఫ్రికన్- అమెరికన్ సహోదరీ సహోదరులను కలవగలిగాం. మేము అక్కడకు వచ్చిన మాన్యుఎల్ మరియు టానియా అనే స్పానిష్ భాష మాట్లాడే జంటను కూడా కలిశాం. ఆ తర్వాత, వాళ్ళు నాటుతున్న హిస్పానిక్ చర్చిలో సేవ చేయడానికి ఆహ్వానించబడ్డాం. వెనువెంటనే, హిస్పానిక్ సంఘ జీవితంలో మరింత పంచుకోవడం మొదలుపెట్టాం. మాన్యుఎల్ మరియు టానియాలు వాక్యం ధ్యానించడానికి వారానికోసారి మాతో సమయం గడిపేవాళ్లు. యామీ హిస్పిక్ చర్చిలో సంగీత పరిచర్యలో సహాయపడింది. మేము వాళ్ళ ద్వారా నవంబర్ 1996లో ఈక్వెడార్ లో సేవ చేయడానికి వెళ్ళాం! మా నాన్నగారు ఒక్కరోజు రాత్రి న్యూబ్రన్స్ క్విక్ లో ఆగడంవల్ల వచ్చిన స్పందనల పరంపరను చూడండి!! అది మేమెదురు చూడనిదా? ఖచ్చితంగా!! మేము దాన్ని అనుకున్నామా? అస్సలు అనుకోలేదు!! మేము ఆత్మదేవుని గాలి ఎక్కడికి వీచిందో అటుగా వెళ్ళడం నేర్చుకున్నాం. మేము  ఆఫ్రికన్-అమెరికన్ లేదా హిస్పానిక్ సహవాసాలకు సేవ చేస్తామని ఎన్నడూ అనుకోలేదు. ఆయన మమ్మల్ని ఎక్కడికి ఊదుతాడో, అక్కడికి వెళ్తాం!! నీ జీవితంలోకి తేవడానికి దేవుడు ఇష్టపడే అనుకోని మార్పుల కోసం సిద్ధంగా ఉండు.

## 5. అభివృద్ధి, ఎదుగుదల కోసం మార్పు అవసరం

**యోహాను 12:24**

**గోధుమ గింజ భూమిలో అది చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును.**

మనం మహిమ నుండి మహిమకు "మార్పు చెందాము." అందుచేత, ఈ దినాన మనం అనుభవిస్తున్న మహిమ స్థాయి నుంచి తర్వాతి స్థాయికి ఎదగడానికి, మనం మొదటిగా మార్చబడాలి. మనల్ని ఎదగనివ్వకుండా నిలువరించే లేక అడ్డగించే ఉద్దేశాలు, వైఖరులు, ప్రవర్తన, మాటలు మారాలి. వాటిని గుర్తించి దేవుని సహాయంతో అవి మారేట్టు చూడాలి. మనం ఉన్న చోటుని ఒక "గోధుమ గింజకు" సాదృశ్యంగా చూడవచ్చు. మనం "సమృద్ధియైన పంట" గా అయ్యే స్థితికి వెళ్లాలంటే, ముందుగా మనం "నేలలో పడాలి", "చావాలి" ఆ తర్వాత "విస్తారంగా ఫలించాలి." ఇది మనలో జరిగే మార్పు ప్రక్రియకు సాదృశ్యంగా ఉంది. మనం మొదటిగా నేలలో పడాలి. దానికి దీనత్వం కావాలి. మనం మారవలసిన అవసరం ఉంది అని అంగీకరించడానికి మన వైపు నుండి దీనత్వం అవసరం. ఇది కొన్నిసార్లు ఒక బాధాకరమైన ప్రక్రియ కావచ్చు. అప్పుడు మనం తర్వాతి స్థాయి మహిమకు లేవనెత్తబడతాం. ఆవిధంగా అభివృద్ధిని, ఎదుగుదలను అనుభవిస్తాం.

# 6. మారే స్వభావం

**ఆదికాండము 1:1-3**

**1 ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.**

**2 భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను. చీకటి అగాధ జలము పైన కమ్మి యుండెను. దేవుని ఆత్మ జలముల పైన అల్లాడుచుండెను.**

**3 దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను.**

ఆత్మ దేవుడు మనల్ని మహిమ నుండి మహిమకు మారుస్తూ ఉంటాడు. పరిశుద్ధాత్మ దేవుడు మార్పుకు సాధనం. భూమి ఆకారం లేకుండా ఖాళీగా మరియు చీకటిగా ఉంది. అయినప్పటికీ ఆత్మ దేవుడు నీళ్లమీద కదులుతూ ఉన్నాడు. దేవుడు "వెలుగు కలుగునుగాక" అని పలకగా బలమైన పరిశుద్ధాత్మ దేవుడు చీకటి మధ్యకు వెలుగును తెచ్చాడు. దేవుడు ఆ సృజనాత్మక, పునర్నిర్మాణ పదాలను పలకడానికి సిద్ధంగా ఉండగా, ఆత్మ దేవుడు ఈ నిరాకారమైన, చీకటిలో శూన్యంగా ఉన్న భూమి మీద పొదుగుతూ ఉన్నాడు. పరిశుద్ధాత్మ దేవుడే మార్పుని తెచ్చే ఆత్మ అని మనం నమ్ముతాం. ఆయనే మార్పుని, పరివర్తనను తెచ్చేవాడు. భూముఖం నిర్మించబడినప్పుడు, ఆయన దాన్ని పెద్ద ఎత్తున చేశాడు (ఆదికాండము 1). అలాంటప్పుడు, దేవుని మహిమతో మనల్ని నింపి, మనల్ని మార్చి మరి ఎంతగా ఆయన మన మీద పని చేయగలడో గదా. తద్వారా మనం కూడా ఆయన దృష్టిలో మంచిగా ఉండగలం. మనం ఆయనకు ఎంతగా లోబడతామో అంతవరకే ఆయన మనలో పని చేయగలడు. పరిశుద్ధాత్మ దేవునికి నీ హృదయాన్ని తెరువు. నిన్ను ఆయనకు సమర్పించుకొని నిన్ను మార్చమని ఆయన్ని అడుగు. నీ జీవితంలో వేటిలోనైతే మారవలసిన అవసరం ఉందో వాటిలో నీకు సహాయపడమని ఆయన్ని అడుగు.

## దేవుని వాక్యం మార్పుని తెస్తుంది

దేవుని సృజనాత్మక, పునర్నిర్మాణపు పనిలో, భూమి మీద పరిశుద్ధాత్ముడు కదలడమే కాక, చీకటిమీద శూన్యం మీద కూడా దేవుని వాక్యం పలుకబడింది (ఆదికాండం 1). అదేవిధంగా, ఆత్మ మరియు వాక్యం కలిసి మన జీవితాల్లో మార్పుని తెస్తారు. నీ హృదయాన్ని, మనస్సుని దేవుని వాక్యం ముందు బహిర్గతం చేయి. నీకు నువ్వే దాన్ని చదివి ధ్యానించు. అప్పుడు దేవుని వాక్యం దాని పరివర్తనా శక్తిని నీ జీవితంలోకి విడుదల చేస్తుంది.

# ఒక ప్రార్ధన

## ప్రభువా, నన్ను మార్చు!

ప్రియమైన తండ్రీ, నేను యేసు నామంలో నీ వద్దకు వస్తున్నా. ప్రభువా, నా జీవితంలో నేను చూసే విషయాల్లో మార్చబడవలసినవి ఉన్నాయి. ప్రభువా, నీ ఆత్మ ద్వారా నీ వాక్యం యొక్క శక్తి ద్వారా నన్ను మార్చు. నేను ఉన్న చోటు నుండి నేను ఎక్కడ ఉండాలని నువ్వు కోరుకుంటున్నావో అక్కడికి వెళ్లాలని కోరుకుంటున్నాను. నేను ఏమైతే అవ్వాలని నువ్వు కోరుకుంటున్నావో అలా అవ్వాలని ఉంది. నువ్వు నాకోసం దాచి ఉంచిన దానినంతటినీ పొందుకోవాలని ఉంది. ప్రభువా, నా హృదయాన్ని, మనస్సుని మార్చు. నా ఉద్దేశాలను, వైఖరులను, నా మాటలను, మరియు ప్రవర్తనను మార్చు. దేవుని విషయాల్లో ఎదగకుండా అభివృద్ధి చెందకుండా ఆటంకపరిచేవాటిని తొలగించడానికి నాకు సహాయం చేయి. అమెన్.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించబడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, "ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు" పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ ***apcwo.org/give*** లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

# FREE PUBLICATIONS

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling*
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God's Word
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens*
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above publications are available for free download from our church website at **apcwo.org/publications**. Many of these publications are also available in other languages. To request your free copy of these publications, please send an email to **bookrequest@apcwo.org**

*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (**apcwo.org/sermons**), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2:4-5, హెబ్రీ 2:3-4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కాసేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్‌బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్‌సైట్ **www.apcwo.org/locations** . చూడండి, లేక **contact@apcwo.org**. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.**

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. "పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము" అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

**''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపో.కా. 10:43).**

**''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).**

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*

## DOWNLOAD THE FREE APP!

*Search for*
"All Peoples Church Bangalore"
in the App or Google play stores.




***A daily 5-minute video devotional.***
***A daily Bible reading and prayer guide.***
***5-minute Sermon summary.***
***Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.***
***Resources with sermons, sermon notes, TV programs, books, music and more.***

***IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!***

# ఆల్ పీపుల్స్ చర్చ్
# బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

**మేము అందించే కోర్సులు**

**సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు**
**డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు**
**బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు**

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ ని దర్శించండి **apcbiblecollege.org**

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్ థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా) ద్వారా గుర్తింపు పొందినది

మన క్రైస్తవ జీవితం పశ్చాత్తాపంతో మొదలయ్యింది. దానిలో తప్పనిసరిగా మన హృదయం, మన మనస్సు మారడం, పాపం నుండీ, సాతాను నుండీ సజీవుడైన దేవునివైపు తిరగడం ఉన్నాయి. అదే క్షణంలో, దేవుడు మనల్ని మన అంతరంగంలో మార్చాడు. మనం కొత్తగా పుట్టాం! మనం క్రీస్తులో కొత్త వ్యక్తిగా అయ్యాం. ఒక్క క్షణంలో దేవుడు మన ఆత్మలో ఒక సృజనాత్మకమైన పని జరిగించాడు. అది మనల్ని చీకటిలో నుండి వెలుగులోకి తెచ్చి, సైతాను బంధకాలనుండి బయటికి తెచ్చి క్రీస్తులో స్వతంత్రుల్ని చేసింది.

క్రీస్తులో మన జీవితం ఒక్క క్షణంలో జరిగిన మార్పుతో మొదలయ్యింది. అది ఓ క్షణంలో జరిగే మరొక కార్యంతో ముగుస్తుంది. కానీ, ఈ రెండిటి మధ్యలో నిరంతరం మారే ప్రక్రియ ఉంది. ఈ పుస్తకం ఆ అంశం గురించే ముఖ్యంగా మాట్లాడుతూ, మనల్ని ప్రేరేపిస్తూ, ఈ నిరంతర మార్పు ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడానికి మనల్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది.

ఆశీష్ రాయిచూర్

**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org